


'బుక్స్ అండ్ బుక్స్' సర్క్యులేటింగ్ లైబ్రరీలోకి వయ్యారంగా అడుగు పెట్టింది శ్వేత.

బిజీగా వుండే ఆ రోడ్డులోని రెండు మూడు స్కూటర్లు ఆమెని 'బేక్' నుంచి చూసి సడెన్ బ్రేకులు వేసాయి.

కౌంటర్ సెల్‌లో కూర్చుని ఆ క్షణం కోసమే ఎదురుచూస్తున్న కేసరి అప్రయత్నంగా తన రింగుల క్రాపును రెండు చేతుల్తో సరిచేసుకొన్నాడు. నాలుకతో రెండు లిప్స్‌కి 'సెలైవా' స్నానం చేయించాడు. షర్టుపై రెండు బటన్స్ తీసేసాడు.

లోలోపల 'నా చంప ఛెళ్ మనిపిస్తుందేమో?' అన్న భయన్ని బయటికి కనబడనీయకుండా కవర్ చేయడానికి నానారకాలుగా ఫేస్ ఫీలింగ్స్ మారుస్తూ రెండు కళ్ళనీ అప్రమత్తంచేసి ఆరాధనా భావంతో ఆమెకేసి చూసాడు.

నిండు పున్నమిరోజున చంద్రబింబంలా ఆమె వదనం వెలిగిపోతోంది. అపుడే మేకప్ అయి వచ్చినట్లుంది, ఫ్రెష్‌గా విరిసిన గులాబీలా నవనవలాడుతూ వింత పరిమళాలని వెదజల్లుతూ కౌంటర్ దగ్గరకొచ్చింది శ్వేత.

ఆమె ధరించిన ట్రాన్స్‌పరెంట్ శారీలో నుంచి 'హేండ్సప్' అన్నట్లు తనకేసి ఎక్కుపెట్టిన ఆమె పయోధరాలపై నుండి చూపు మరల్చుకోలేకపోయాడు కేసరి.

టేబుల్ కంటే కొంచెం పొడుగుందేమో, తోడుబడిన పాల సముద్రంలో వేలుపెట్టి నొక్కినట్లున్న ఆమె నాభీమండల సుడిగుండంలో కేసరి చూపులు చిక్కుకున్నాయి.

అంతకు ముందు రోజు తీసుకున్న యండమూరి 'వెన్నెల్లో ఆడపిల్ల' అక్కడ పెట్టి, కేసరికేసి 'ఇచ్చినట్లు టిక్ చేసుకో' అన్నట్లు చూసి విసురుగా వెనక్కి తిరిగి పుస్తకాల రేక్‌ల వైపు నడిచింది.


ఆ ఊపుకి తాచుపాములా, నల్లని పొడవైన జడ ఆమె పిరుదులపై విచిత్రంగా నాట్యమాడడం కేసరి చూపుల నుంచి తప్పించుకోలేకపోయింది.

కేసరి చదువు అయిపోయి, నిరుద్యోగుల జాబితాలో చేరి, బ్యాంకు వారి ఆర్థిక సహాయంతో, సర్క్యులేటింగ్ లైబ్రరీ పెట్టి ఆరునెలలైంది.

ఇప్పటి వరకు తన లైబ్రరీలోనే పరిచయం కలిగి, ఆ పరిచయం పెరిగి ప్రేమై, పెళ్ళయిన ఐదారు జంటలను చూసాడు కేసరి. అందుకే ప్రేమించి, పెళ్ళాడాలనే తపనలో కొట్టుమిట్టాడుతున్నాడు.

పదిరోజుల క్రితం వరకు ఏ అమ్మాయిని చూసినా చూడగానే 'ఈ అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకుంటే బాగుంటుంది' అని అనిపించలేదు కేసరికి.

తెలుగు కళాసమితి, న్యూజెర్సీ కార్టూన్ల పోటీలో బహుమతి పొందినకార్టూన్!




కానీ పది రోజుల క్రితం తన లైబ్రరీలో నెల రోజులకు మెంబర్‌షిప్ ఓపెన్ చేసిన శ్వేతని చూడగానే 'ప్రేమించెయ్-పెళ్ళి చేసుకో' అని తన మనసు పదే పదే సిగ్నల్స్ ఇచ్చేసింది.

కేసరి ఆరోజే తన ఫ్రండు సుబ్బారావుతో తన మనసు ఉబలాటం గురించి చెప్పాడు.

సుబ్బారావు 'నక్షత్రాలొస్తున్నాయి జాగ్రత్త' నవల ద్వారా ప్రేమాయణం సాగించి, అతి ఫాస్టుగా వారం రోజుల్లోనే రిజిష్ట్రార్ ఆఫీసులో పెళ్ళి చేసుకున్న ప్రేమ తపస్వి.

అందుకే సుబ్బారావుని సలహా కోసం అప్రోచ్ అయ్యాడు. కేసరి ఇప్పించిన కూల్ డ్రింక్ కూల్‌గా సిప్‌చేస్తూ "ఒరేయ్! ప్రేమ అనేది 'నయాగరా'లా ఫాస్ట్‌గా సాగిపోతేనే సఫలమవుతుంది. మనకులాగానే వయసులో వున్న ప్రతి ఆడపిల్లకి కూడా ఎవరో ఒకర్ని ప్రేమించాలని అనిపిస్తూ వుంటుంది. అందుకే ఆ పిల్లకి పెళ్ళి కాలేదని ఇంకెవర్నీ ప్రేమించలేదనీ నిర్ధారించుకుని 'ఐ లవ్ యూ కార్డ్ కొట్టెయ్' అని ఓ సలహా పారేశాడు సుబ్బారావు.

కేసరికి ఈ సలహా బాగా నచ్చింది. ఓ రెండ్రోజులు శ్వేత మెడ, పాదాలు పరిశీలనగా చూశాడు. మెళ్ళో ఒక గోల్డ్ చైన్ తప్పించి మంగళ సూత్రాలు, వల్లపూసలు లాంటి 'మేరేజ్ లైసెన్స్' చిహ్నాలేవి కనబడలేదు. బొటనవేలు పక్క వేలుని ఎంతో కష్టపడి చూడగలిగాడు. ఆ వేలుకి మెట్టెలు లేకపోవడంతో 'ఆహా' నేను ఎంత అదృష్టవంతుడినో' అనుకుని హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు కేసరి.

ఎంతో వినయంగా, తలొంచుకుని తన లైబ్రరీలోకి అడుగు పెట్టే శ్వేత ఇంకొకళ్ళని ఆల్‌రెడీ ప్రేమించి వుండటానికి వీల్లేదని ఓ మూడ్రోజులు తీవ్రంగా ఆలోచించాక నిశ్చయించుకున్నాడు. అందుకే సుబ్బారావు రెండో పాయింట్‌ని అతి తేలికగా మనసులోనే తీసిపారేశాడు.

లైన్ క్లియర్ చేసుకుని శ్వేత కోసం ఎదురు చూస్తున్న కేసరికి శ్వేత నిన్ననే 'వెన్నెల్లో ఆడపిల్ల' సెలెక్ట్ చేసుకోవడం శుభసూచకంగా కన్పించింది. యండమూరి 'వెన్నెల్లో ఆడపిల్ల' వర్ణన అచ్చు శ్వేతకు సరిపోయేలా వుందని కేసరికి శ్వేతని చూసిన మొదటి క్షణమే అనిపించింది.

లవ్ షేప్‌లో కట్ చేసిన ఒక కార్డుపైన "డియర్ శ్వేతా ఐ లవ్ యూ 'నీ' కావాలనుకుంటున్న 'కే' అని రాసి శ్వేత తీసుకున్న నవలలో పెట్టి ఇచ్చేశాడు.

సుబ్బారావు 'బీ ఫాస్ట్ ఇన్ లవ్' అని పదే పదే నూరిపోయడంవల్ల అలా 'ఇంపల్సివ్'గా బిహేవ్ చేసాడేకానీ, రాత్రంతా ఏదో తెలియని భయంతో నిద్రపట్టలేదు కేసరికి.

శ్వేతకి తనని ప్రేమించడం ఇష్టం లేకపోతే?

లైబ్రరీలో అందరిముందు ఆ 'కార్డు' చూపించి చెంప పగులగొడితే? వాళ్ళన్నయ్యని తెచ్చి నన్ను చితక తన్నిస్తే?

ఇలాంటి ఆలోచనల్తో కేసరి నిన్నటి నుండి నిద్రలేకుండా రెస్ట్‌లెస్‌గా వున్నాడు.

అంతలో శ్వేత వచ్చి మల్లాది 'పాణి గ్రహణం' బుక్ తీసుకుని రాయించుకొని వెళ్ళిపోయింది.

కేసరి నాడీ మండలం మొద్దుబారిపోయింది. వెన్నెల్లో ఆడపిల్ల నవలలో తను పెట్టిన 'లవ్ సైన్ కార్డ్'లేదు. అలాగని దానికి రిప్లయ్ కూడా లేదు. ఆమె దగ్గర నుండి ఏ విధమైన లవ్ ఇండికేషనూ లేదు.

శ్వేత ఉద్దేశ్యం ఏమిటి? నేనంటే ఇష్టం లేకపోతే మళ్ళీ వచ్చి పుస్తకం

ఎందుకు తీసుకెళ్ళింది?

'నాది ఒన్ వే లవ్వేనా?' అని మధనపడుతూ కేసరి కుర్చీలో వెనక్కి వాలిపోయాడు.

* * *

శ్వేత నడిచి వెళ్తోంది.

ఆమె ఆలోచనలు ఆమెకే అర్థంకాని ఒక విచిత్రమైన స్థితిని చేరుకుంటున్నాయి.

'ఆడదానికి అందమే శాపమా?' అన్న ఆలోచన ప్రస్తుతం ఆమె మెదడును తొలిచేస్తోంది.

శ్వేత అందాన్ని చూసి ఎందరో అబ్బాయిలు ప్రేమ బాణాలు ఎక్కుపెట్టారు. చిన్నప్పటి నుండి ఎంతోమంది తనకు ప్రేమలేఖలు వ్రాశారు.

అన్నిటినీ ఎంతో ఓర్పుతో నేర్పుగా తను తిప్పికొట్టింది. ఆ విషయంతో ఆమెకు అనుభవం ఎన్నో పాఠాలు నేర్పింది. ఆ అనుభవంతోనే తను ఇంకొకర్ని ప్రేమించడానికి అవసరమైన మానసిక పరిపక్వతను సంపాదించుకొంది.

సరిగ్గా ఆ సమయంలో టైప్ ఇన్స్టిట్యూట్‌లో 'అనిల్' తారసపడ్డాడు. ఎందుకో తనకే తెలీదు అతన్ని చూసిన మొదటిసారే 'నేను ఇతన్ని ప్రేమిస్తానేమో?' అని అనిపించింది శ్వేతకి.

కొన్ని రోజులకు రోజూ తన వైపు 'కాజువల్'గా చూసే అనిల్ చూపుల్లో తేడా గమనించింది శ్వేత.

ఆ తేడా కోసమే తను నిరీక్షిస్తున్నట్టు శ్వేత మనసు గాలిలో స్వేచ్ఛగా తేలిపోయింది. ఒక ప్రేమకు అంకురార్పణ జరిగింది.

ఇద్దరికీ టైపు పరీక్షలయ్యే లోపు ఇద్దరూ ఒకరికొకరు ఒకరికి తెలియకుండా ఒకరు పెట్టుకున్న ప్రేమ పరీక్షలు పాసయ్యారు.

పార్కులో అనిల్ తన ఒళ్ళో తల పెట్టుకుని కబుర్లు చెబుతుంటే తను 'ఊ' కూడా కొట్టలేని తన్మయత్వంలో ఊగిసలాడేది. ఒకసారి అనిల్ ముద్దు పేరుతో తన బుగ్గ తియ్యగా కొరికాడు. పులకింతల ప్రకంపనాలు వళ్ళంతా పాకి ఏదో తీయని హాయిని రేపాయి.

'వెంకటేశ్వర మహాత్మ్యం' సినిమాలో అనిల్ చేసిన చిలిపిపనులు శ్వేత మనసులో ఎప్పటికీ మధురస్మృతులుగా నిలిచిపోతాయి. కానీ వాళ్ళిద్దరూ హద్దుమీరి ప్రవర్తించలేదు. ఒకర్ని విడిచి ఒకరు వుండలేని స్థితికి చేరుకున్నారు.

ఒక మహానదిలో సుడిగుండం ఎంత సహజమో ఒక స్వచ్ఛమైన ప్రేమకు 'గండం' అంతే సహజం.

అనిల్‌కి హైద్రాబాదులో గవర్నమెంటు ఉద్యోగం వచ్చింది. అప్పటి వరకూ అనిల్ గురించే ఆలోచించింది శ్వేత. అనిల్ కుటుంబం గురించి కానీ, వాళ్ళ స్టేటస్ గురించికానీ ఆలోచించలేదు.

అనిల్ ఇంకో పది రోజుల్లో వెళ్ళిపోతున్నాడు. అపుడు వచ్చింది వాళ్ళ మధ్య పెళ్ళి ప్రస్తావన.

అనిల్ వాళ్ళ తల్లిదండ్రులకు అనిల్ ఒక్కడే కొడుకు. ఇద్దరు కూతుళ్ళకూ పెళ్ళిళ్ళయి అత్తవారింటికి వెళ్ళిపోయారు.

అనిల్ ఇంట్లో తన ప్రేమ గురించి చెప్పినపుడు మొదట ఒకింత ఆశ్చర్యపోయి తర్వాత శ్వేత వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్నిటికీ సంతోషంగా తలూపేసారు.

"ఆ అమ్మాయినే చేసుకో! మాకూ నువ్వొక్కడివే కదా! నీ సుఖం

"కట్టుకున్న మొగుడు మీద కసితో అతడికి మాత్రమే చెందాల్సిన ఆనందాన్ని పరాయి మగవాడికి ఇచ్చి కసి తీర్చుకున్నానని తృప్తిపడే సైకో ఫేస్లిస్ చాలా మంది వున్నారు. భర్తని ఎదిరించలేని బేలతనం – నిస్సహాయత – ఉక్రోషం వారిని ఈ తరహా ప్రతీకారానికి పురికొల్పుతుంది. ఇదొక రకమయిన మానసిక రుగ్మత. డాక్టరు అంటే శారీరకమైన జబ్బులకు మందులు ఇచ్చేవాడు/ ఆపరేషన్లు చేసేవాడే కాదు; మానసిక సమస్యలను రూపుమాపేవారు కూడా వున్నారు. వారినే సైకియాట్రిస్ట్లు అంటారు."

తర్వాతే మాకు ఏదైనా?" అంటూనే అనిల్ తండ్రి అద్భుతమైన, అనుభవపూర్వకమైన ఒక మెలిక వేసాడు. ఆ రాత్రి అనిల్ మనసు మనసులో లేదు.

"ఒరేయ్! మనం లక్షాధికారులం కాదు. మధ్యతరగతి వెధవలం. నీ చెల్లెళ్ళకు పెళ్ళి చేసేసరికి నాకు తాతలు దిగొచ్చారు. ప్రేమ, దోమ అంటూ తిరిగి ఎవర్తో ఒకదాన్ని ముడేసుకుంటే, నీకొచ్చే జీతం రాళ్ళతో హైద్రాబాద్‌లో మనమందరం ఎట్లా బతుకుతాంరా!" అంటూ ఒక యాభై వేలయినా తీసుకొస్తేనే ఆ అమ్మాయిని కోడలిగా స్వీకరించేది అని నిక్కచ్చిగా తేల్చి చెప్పిన తన తండ్రి మాటలు చెవుల్లో పదే పదే మార్మోగుతున్నాయి.

ఆ తర్వాత మూడ్రోజులు అనిల్ తన తల్లి దండ్రుల్ని ఒప్పించడానికి ఎంతగానో ప్రయత్నించాడు.

అది ప్రేమ కాదు ఆకర్షణ అన్నారు. డబ్బు విలువ పెళ్ళయితేకాని తెలియదన్నారు. ఈ కాలంలో ఆడపిల్లలు, అవకాశం, డబ్బు చూసి ప్రేమిస్తారు. తర్వాత కొడుకుని, తల్లిదండ్రుల్ని వేరుచేస్తారు" అని అన్నారు.

శ్వేతకి అనిల్ ఇంట్లో జరిగిందంతా పూసగుచ్చినట్టు చెప్పాడు. ఎలాగైనా ఒక యాభైవేలు తెస్తే మనం జీవితాంతం హాయిగా బ్రతకొచ్చని చెప్పాడు బ్రతిమాలాడు.

శ్వేత హృదయంలో వెయ్యి అగ్ని పర్వతాలు ఒక్కసారి బ్రద్దలైనట్టు అయ్యింది.

తనేమని సమాధానం చెప్పగలదు?

ఇంటికెళ్ళితే కనపడే తాగుబోతు తండ్రి, టైలరింగ్ మిషన్ మీద పడి కుట్టీ, కుట్టీ అలసి సొలసిన బక్క తల్లి, ఇంకా చిన్న పిల్లలయిన చెల్లి తమ్ముడు వీళ్ళు తనకు ఏమాత్రం సహాయం చేయలేరని తెల్సు.

అనిల్‌కి తన కుటుంబ పరిస్థితి అంతా చెప్పేసి భోరున ఏడ్చేసింది శ్వేత. అనిల్ తన అశక్తతను వ్యక్తం చేస్తూ శ్వేతని ఓదార్చడానికి ప్రయత్నించాడు.

అనిల్ వాళ్ళ కుటుంబం అంతా హైద్రాబాద్‌లో కొత్త కాపురం మొదలు పెట్టడానికి వెళ్ళిపోయారు. వెళ్ళే రోజున అనిల్ ఈ సమస్యకు త్వరలోనే ఒక పరిష్కారం కనుక్కొని ఉత్తరం రాస్తానని శ్వేతకు మాటిచ్చాడు.

శ్వేత కన్న కలలన్నీ కల్లలైపోయాయి. మనసు కకావికలమైపోయింది. అందుకే ఈ ఊళ్ళో వున్న వాళ్ళ ఆంటీ వాళ్ళింటికి ప్రశాంతత కోసం

వచ్చింది.

ఈ పది రోజుల అనిల్ ఎడబాటులో అనిల్ మీద ప్రేమ స్థానంలో చిన్న చిన్నగా అసహ్యం చోటుచేసుకుంటోంది శ్వేత మదిలో.

"నేను ఆరు నూరైనా ఆ అమ్మాయినే చేసుకుంటాను అని గట్టిగా చెప్పలేని అనిల్ ఏం మగాడు?" అని ఈ పది రోజుల్లో చాలాసార్లు అనిపించింది శ్వేతకు.

కరెక్టుగా అనిల్ మీద నెగటివ్ వేవ్స్ శ్వేత మదిలో మొదలవ్వడం, కేసరి 'ఐ లవ్ యూ' అని వెంటబడటం, శ్వేత ఆలోచనలని ఇంకా బ్యాలెన్స్ తప్పేలా చేసాయి.

గజిబిజి ఆలోచనల్తో ఇంటికిచేరి కాస్త కాఫీ త్రాగి, మల్లాది నవల చదువుతూ కూర్చుంది శ్వేత.

మరుసటి రోజు శ్వేత తీసుకొన్న పుస్తకంలో మళ్ళీ లవ్ స్లిప్ రాసిపెట్టి చ్చాడు కేసరి.

"శ్వేత డార్లింగ్! ఐ లవ్ యూ వెరీమచ్! శ్వేత కేసరి అంటే తెల్లని సింహం. నీ పేరు పక్కన నా పేరు పెడితేనే అంత అందమైన పేరు తయారైతే నీవు నా పక్కన చేరితే నా జీవితం ఎంత అందంగా వుంటుందో అని కలలు కంటూ బ్రతుకుతున్న నీ కాలేని కేసరి"

ఇంటికొచ్చి నవలలో ఆ స్లిప్ చూసిన శ్వేత మనసులో మళ్ళీ అలజడి రేగింది.

ఒక్కసారి అనిల్‌ని గుర్తు తెచ్చుకుంది. "నా మనసు నీకే అంకితం" అని మనసు ఘోషిస్తోంది.

కానీ ఎలా? సమస్యకు పరిష్కారం తన చేతుల్లో లేని 'డబ్బు' అయి కూర్చుంది.

ఒక ప్రేమ పట్ల నిజాయితీగల ఆడపిల్ల మనసు ఒకళ్ళకే ఇవ్వగలదు. శ్వేత కూడా అంతే!

స్నేహం, శీలం మీద ఎన్నో గొప్ప గొప్ప ఆలోచనలు శ్వేత మనసులో వుండేవి. అవన్నీ 'డబ్బు' మూలంగా కొంచెం కొంచెం సడలిపోతున్నాయి.

డబ్బు జీవితాన్ని శాసించడం శ్వేత లేత మనసుని విపరీతంగా గాయపరిచింది.

అనిల్‌కి తన తల్లిదండ్రులు, వాళ్ళ డబ్బే ముఖ్యమైనపుడు తనకి తన వాళ్ళూ, తన జీవితం ముఖ్యం.

అనిల్ హైద్రాబాద్ వెళ్ళి త్వరలో ఏదో ఒక పరిష్కారం చూపిస్తూ లెటర్ రాస్తానన్నాడు.

అనిల్‌కి ఒక నెలరోజులు గడువు ఇద్దామనుకుంది శ్వేత. ఈ నెల లోపు రాకపోతే తన దోవ తను చూసుకుందామనే నిర్ణయానికొచ్చింది.

ఇంకొన్ని రోజులు కేసరి స్లిప్పులతో నవలల్తో ఇట్టే గడిచిపోయాయి.

శ్వేత మెంబర్‌షిప్ కట్టి ఇరవై రోజులైపోయింది. ఇంకో పది రోజుల్లో శ్వేత వెళ్ళిపోతుందేమో? అన్న బాధతో వున్నాడు కేసరి. శ్వేత వైపు నుంచి రియాక్షనూ లేదు, రెస్పాన్సూ లేదు. అంతా సస్పెన్స్ నవలలా వుంది కేసరి పరిస్థితి.

శ్వేత ఆలోచిస్తోంది. అనిల్ వెళ్ళి ఇరవై రోజులైంది. ఏవిధమైన సమాచారమూ లేదు. ఇంకో పది రోజుల్లో నా అనిల్ నాకు కాకుండా పోతాడేమో?' దిండులో తల పెట్టుకుని వెక్కి వెక్కి ఏడుస్తోంది శ్వేత.

అలా ఎంతసేపు ఏడ్చిందో తెలీదు. ఆ ఏడుపు అనిల్ మీద ద్వేషంగా


బహుమతులు అందజేస్తున్నవారు:



మారిపోతోంది.

జీవితంలో అనిల్ మీద ఎప్పటికైనా ఒక చావు దెబ్బ తియ్యాలని అంత ఏడుపులో కూడా ఆమె మనసు ఉవ్విళ్ళూరుతోంది.

బయట చప్పుడైతే తలెత్తి చూసింది శ్వేత. 'అమ్మ వస్తోంది! అనిల్ లెటర్ రాశాడేమో!" అనుకుంటూ ముఖం తుడుచుకుని బయటకొచ్చింది.

అనిల్ రాసిన ఉత్తరం ఆమె శ్వేత చేతిలో పెట్టింది.

కనీసం పాతిక వేలైనా ఇస్తేగానీ తనా ఇంటి కోడలు కాలేదని వాళ్ళ ఫాదర్ తేల్చి చెప్పాడుట. అదీ ఒక పది రోజుల్లో అయితేనే వీలుంటుందిట.

మిగతా ఉత్తరం అంతా అనిల్ బాధతో తన నిస్సహాయతను వ్యక్తం చేస్తూ రాశాడు.

తల్లి ఉత్తరంతోపాటు తమ ఇల్లు తాకట్టు పెట్టగా వచ్చిన పాతిక వేల రూపాయల డ్రాఫ్టు శ్వేతకిచ్చింది.

"నువ్వయినా సుఖంగా వుండు తల్లీ" అంటూ డ్రాఫ్టు ఇస్తూ దీవిస్తున్న తల్లి ప్రేమ, అనిల్ ప్రేమకన్నా వెయ్యి రెట్లు ఎక్కువ అనిపించింది శ్వేతకు.

ఆ రాత్రంతా ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చింది శ్వేత. ప్రొద్దున్నే "నేను ఇంకో రెండు మూడు రోజుల్లో వచ్చేస్తాను" అని చెప్పి తల్లిని పంపేసింది.

ఆ సాయంత్రం తను తెచ్చిన పుస్తకంలో 'శ్రీనివాస్ టాకీస్‌లో రేపు ఆదివారం భక్త మార్కండేయ సినిమా ఫస్ట్ షోకి వెళదాం' అని స్లిప్పు రాసి పెట్టి కేసరికి ఇచ్చొచ్చింది.

రిక్షాలో శ్రీనివాస్ టాకీస్‌కి బయల్దేరింది శ్వేత. "తప్పు చేస్తున్నానా?" అన్న ఆలోచనతో ఆమె బుర్ర బద్దలైపోతోంది.

కానీ ఏ ఆడపిల్ల తీసుకోలేని అతి కఠోర నిర్ణయాన్ని ఆమె తీసుకోవాల్సి వచ్చిన పరిస్థితి కల్పించింది సమాజం.

తను మొదటిసారిగా మనసిచ్చి మెచ్చిన మగాడు అనిల్. తన జీవితం అనిల్‌కే అంకితమని ఎన్నో బంగారు కలలు కన్న కన్నెపిల్ల ఆమె. తన అందాలన్నీ మొదటి రాత్రి తను మనసారా ప్రేమించిన అనిల్‌కే అందించాలని తహతహ లాడిన శ్వేత మనసు వికలమైపోయింది.

రక్తం పంచి పుట్టించిన తల్లి చావుకి తెగించి తనని అత్తారింటికి పంప డానికి సిద్ధమైన వైనం ఆమెని ఆలోచించేలా చేసింది.

కానీ ఎందుకో తెలీదు ఆమెకు అనిల్ అంటే ప్రాణం, అనిల్‌తో జీవితమే తనకు ఇష్టం. తనని ఇంతగా కష్టపెట్టి అవమాన పరచిన అనిల్‌కి తగిన శాస్తి చేయాలి అనుకుని ఆచరణలో పెట్టడానికి వెళ్తోంది శ్వేత.

హాలు దగ్గర ట్రిమ్‌గా తయారై వచ్చిన కేసరి శ్వేత కోసం ఎదురు చూస్తున్నాడు.

ఇద్దరూ సినిమా హాల్లో కూర్చున్నారు.

"ఏమి మాట్లాడేం?" సినిమా మొదలైన పది నిముషాల్లో పదిసార్లు అనుకున్నాడు కేసరి.

కేసరి ఆలోచనలను విలువునా చీలుస్తూ కత్తిలాంటి శ్వేత మాట చెవులను తాకింది. "ఏదైనా లాడ్జికి వెళ్దామా?"

ఎవరైనా విన్నారేమోనని హాలంతా కలియజూశాడు. వాళ్ళిద్దరూ కాక ఇంకో పది మంది అక్కడక్కడా వున్నారు.

ఒక్క క్షణం 'గీతాంజలి' సినిమాలో హీరోయిన్ "లేచిపోదామా?" అని అడిగినట్లనిపించింది.

ఒక అందమైన అమ్మాయి, వయసులో వున్న అబ్బాయిని లాడ్జికెళదామా అని అడిగితే ఎంతటి మొద్దు బుర్రయినా పాదరసంలా పనిచేస్తుంది.

కాసేపటికి వాళ్ళిద్దరూ ఒక లాడ్జి రూములో వున్నారు.

శ్వేత తను ఇన్నాళ్ళూ ఎంతో అపురూపంగా చూసుకున్న తన యవ్వన సామ్రాజ్యపు అందాలని కేసరికి అర్పించింది.

తన దైవం, తన జీవిత భాగస్వామి అని ఊహించుకొన్న ప్రియుడు అనిల్ మీద ద్వేషం, ప్రేయసి పగగా మారి కేసరిని అదృష్టంగా వలచింది.

శ్వేతకి ప్రేమ, శీలం అన్నీ 'ట్రాష్' అనిపించింది. అన్నీ డబ్బు తర్వాతే అనిపించింది. అదే ఒక ఆడపిల్ల అతి అరుదైన నిర్ణయం తీసుకోవడానికి దారితీసింది.

పాతికవేలు, లక్షా పెడితే రాని అనిర్వచనీయమైన 'కన్నెరికపు' అనుభూతులను శ్వేతకు కాబోయే భర్తగా అనిల్ శాశ్వతంగా కోల్పోయాడు.

అంతా అయిపోయిన తర్వాత తన కథ టూకీగా చెప్పి తను 'కాల్ గర్ల్'ని కానని, తన 'పగ' తీర్చుకోవడానికి సహకరించినందుకు కేసరికి థాంక్స్ చెప్పి తనని శాశ్వతంగా మర్చిపొమ్మని కోరిన శ్వేతని విస్తుపోయి చూస్తుండిపోయాడు కేసరి.

ఇద్దరూ బయటకొచ్చారు. శ్వేత 'బై' చెప్పేసి రిక్షా ఎక్కి వెళ్ళిపోయింది. కేసరికి అంతా కలలో జరిగినట్లుంది.

"మానవునితో సంభోగిస్తే నీకు శాప విమోచన కలుగుతుంది" అని శపించ బడిన గంధర్వ కన్యలా అనిపించింది శ్వేత.

అలా వెళ్ళిపోతున్న శ్వేతని చూస్తే చిన్నప్పుడు 'బొమ్మరిల్లు' 'భేతాళ కథలు'లో "అప్పటి వరకూ అక్కడున్న అందమైన అమ్మాయి శ్వేత కేసరిగా మారి అడవిలోకి పెరుగెత్తింది" అని గుర్తొచ్చి నవ్వుకుంటూ తీయని అనుభూతులను భుజం మీద మోసుకుంటూ లైబ్రరీ వైపు సాగాడు కేసరి.


## 10% డిస్కౌంట్


కైనెటిక్ ఎయిర్ కూలర్

కైనెటిక్ ఎయిర్ కూలర్లు, వాషింగ్ మెషీన్లు, కిచెన్ మెషీన్ల కొనుగోలుపై 10 శాతం తగ్గింపు పొందండి !

పాఠకుని పేరు :..............................

పూర్తి చిరునామా :..............................

..............................

మీ దగ్గరలోని కైనెటిక్ డీలర్‌కి ఈ కూపన్ అందజేయండి


కైనెటిక్ వాషింగ్ మెషిన్

ప్రత్యేక సూచన : ఈ కూపన్ వినియోగించుకున్న ప్రతి 25 మందిలో ఒకరికి లక్కీడిప్ ద్వారా కైనెటిక్ కంపెనీ నుండి సర్‌ప్రైజ్ గిఫ్ట్ అందజేయబడుతుంది. కనుక మీ పూర్తి చిరునామా మరువవద్దు.